
# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

మంగళవారం,
ఫిబ్రవరి 24, 2026

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## ఝార్ఖండ్ లో కుప్పకూలిన ఎయిర్ అంబులెన్స్

- ఝార్ఖండ్‌లో కుప్పకూలిన రెడ్‌బర్డ్ ఎయిర్‌వేస్ విమానం
- రాంచీ నుంచి ఢిల్లీ వెళ్తుండగా చత్రా జిల్లాలో ఘటన
- విమానంలో పైలట్లు, రోగి సహా ఏడుగురు ప్రయాణికులు
- ప్రమాదంలో ఏడుగురూ మృతి చెందినట్లు అధికారులు వెల్లడి



మిగతా 2లో


## తన పేరుతో సంస్థల ఏర్పాటుపై స్పందించిన కేటీఆర్

కేటీఆర్ సేవా సమితి, కేటీఆర్ సేవ పేరుతో కార్యకలాపాలు

తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని స్పష్టీకరణ




## తిరుమలరుమల లడ్డూ వివాదం..

- ఏపీ ప్రభుత్వానికి సుప్రీంలో భారీ ఊరట
- ఏకసభ్య కమిషన్ ఏర్పాటును సవాలు చేసిన సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్ కొట్టివేత
- కమిటీ విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసిన సుప్రీం ధర్మాసనం
- సిట్, కమిటీ దర్యాప్తులు వేర్వేరని, ఒకదానిపై ఒకటి ప్రభావం చూపవని వెల్లడి
- రిటైర్డ్ ఐఏఎస్ దినేశ్‌కుమార్ కమిటీ నివేదికకు మార్గం సుగమం

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం ఆరోపణలకు సంబంధించిన వివాదంలో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో పెద్ద ఊరట లభించింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ విచారణను కొనసాగించవచ్చని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కమిషన్ నియామకాన్ని సవాలు చేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ఇవాళ కీలక తీర్పు వెలువరించింది.

## పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్...



- ఉత్తమ పనితీరు కనబరిచే వారికి అభినందన లేఖలు పంపాలని సీఎం ఆదేశం
- రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి, ఫ్రెష్ లుక్ తీసుకురావాలని దిశానిర్దేశం
- ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత లేకుండా చూడాలని, పారిశుద్ధ్యంపై దృష్టి పెట్టాలని సూచన
- టెక్నాలజీ ఆధారిత సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ

ప్రభుత్వ యంత్రాంగంలో జవాబుదారీతనం పెంచడంతో పాటు, ఉద్యోగుల్లో నూతనోత్సాహం నింపే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఉద్యోగుల పనితీరు ఆధారంగా వారికి వెయిటేజ్ ఇవ్వాలని, ఉత్తమ పనితీరు కనబరిచే వారిని గుర్తించి ప్రభుత్వం తరపున అభినందన లేఖలు పంపాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడమే లక్ష్యంగా సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల పనితీరును ప్రోత్సహించే ఈ నూతన విధానాన్ని ప్రకటించారు.


- మిగతా 2వ పేజీలో





## కొయ్యలగూడెం మండలంలో రవాణా సమస్యకు పవన్ పరిష్కారం

- ఎర్రంపేటరాజవరం మధ్య 3 కి.మీ. డొంక రోడ్డు నిర్మాణం పూర్తి
- ఉపాధి హామీ పథకం నిధులతో మూడు నెలల్లో పూర్తి
- రైతులకు, 12,500 మంది ప్రజలకు రవాణా సౌకర్యం

## పొందూరు ఖాదీతో నారా లోకేశ్‌కు శ్రీకాకుళం నేతల సరదా కౌంటర్

- ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులకు మంత్రి లోకేశ్ ఆత్మీయ విందు
- రాజకీయాలకు దూరంగా నవ్వులు పూయించిన ఆత్మీయ సమావేశం
- నేతల వినతులపై నివేదికలు అందించి, కుటుంబసభ్యులకు చీరల బహూకరణ
- టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కుటుంబసమేతంగా హాజరు

## ఈసారి సేవ చేసే అవకాశం బీజేపీకి ఇవ్వండి..



### బెంగాలీయులకు మోడీ పిలుపు

### ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు

ఈసారి బీజేపీ ప్రభుత్వానికి సేవ చేసే అవకాశం ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ ప్రజలను ప్రధాని మోడీ కోరారు. ఈ మేరకు బెంగాలీయులను ఉద్దేశించి బహిరంగ లేఖ విడుదల చేశారు. రాష్ట్ర అభివృద్ధి, శాంతి భద్రతలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తావిస్తూ హిందీ, బెంగాల్ భాషల్లో లేఖలు రాశారు. లేఖ ప్రారంభంలో కాళీమాతను స్తుతిస్తూ రాశారు. త్వరలోనే బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. షెడ్యూల్ విడుదలకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ తరుణంలో ప్రధాని మోడీ లేఖ రాయడం కీలకంగా మారింది. రాబోయే నెలల్లో రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించే అధికారం ప్రజలదేనని లేఖలో పేర్కొన్నారు. అభివృద్ధి, సంపన్నమైన రాష్ట్రంగా మార్చేందుకు ఇదొక అవకాశం అని.. ఈ అభివృద్ధి ప్రయాణంలో బెంగాలీయులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.


వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ దినపత్రికలో పని చేయడానికి ఆసక్తి ఉన్న విలేకరులకు ఇదే మా ఆహ్వానం... ప్రజా సమస్యలను వార్తలుగా మలిచే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి వార్త మిర్రర్ మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల వారిగా విలేకరులుగా పని చేయడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక కల్పించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విలేకరులుగా మీ ప్రాంత ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నించండి... ప్రజా సమస్యల పరిష్కారానికై బాధ్యతా గలిగిన జర్నలిస్టులుగా కృషి చేయండి

::: వివరాల కోసం సంప్రదించండి

గణేష్ సాగర్ నెట్వర్క్ ఇంచార్జ్ 9908710655

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు..

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత్' (ఎఎపూ) పేరును ఇకపై లిలి'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్'లిలిగా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మార్పుతో పాటు, ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. రాజకీయ పార్టీల బలోపేతానికి సంబంధించి కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మరికొన్ని కీలక భూ కేటాయింపులపై కూడా కేబినెట్ స్పష్టతనిచ్చింది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణం లేదా ఇతర ఆధ్యాత్మిక సేవల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించారు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో కొత్తగా జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణానికి గాను 70 ఎకరాల భారీ కేటాయింపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిపాలనా సౌలభ్యం కోసం , రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి రానున్నాయి.

**తెలంగాణలో మెగా నిర్ణయాలు.. ఎవరికెంత లాభం.?**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలతో మరోసారి సంచలనం సృష్టించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం నుంచి హైదరాబాద్ మెట్రో స్వాధీనం వరకు పలు ప్రధాన అంశాలపై కీలక ఆమోదాలు లభించాయి. ప్రమాద బీమా, క్యాష్‌లెస్ హెల్త్ స్కీమ్, హెచ్ఎండిఎ విస్తరణ, రోడ్లునీటి ప్రాజెక్టులు వంటి నిర్ణయాలతో రాష్ట్ర పరిపాలనలో కొత్త దిశ కనిపిస్తోంది.

1. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం.. భద్రతకు రాష్ట్ర మంత్రి వర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశంలోనే ఆదర్శవంతమైన కొత్త పథకాలు అమలు చేసేందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈరోజు జరిగిన మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తి భద్రత, భరోసా కల్పించేందుకు రెండు కొత్త పథకాలను ప్రారంభిస్తుంది.

**మొదటిది.. ఉద్యోగుల ప్రమాద బీమా పథకం**

- దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రంలో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు అందరికి, పెన్షనర్లకు ప్రమాద బీమా పథకం అమలు చేస్తుంది.
- ఉద్యోగులు ఒక్క రూపాయి ప్రీమియం కూడా చెల్లించకుండా ఈ పథకాన్ని అమలు చేస్తుంది.
- మన ప్రభుత్వం తొలిసారిగా సింగరేణిలో, ట్రాన్స్ కోలో ఉద్యోగ వర్గాలకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. అక్కడ విజయవంతంగా అమలు చేసింది.
- ఇప్పుడు రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు అందరికి ఈ పథకాన్ని ప్రారంభిస్తుంది.
- ఈ ప్రమాద బీమా అమలుతో ఒకవేళ ఎవరైనా ప్రమాదం లో మరణిస్తే రూ.1.2 కోట్లు ప్రమాద బీమా పరిహారం అందుతుంది.
- సహజ మరణానికి 60 ఏళ్ల వరకు ఉద్యోగులకు రూ.10 లక్షల టర్మ్ ఇన్సూరెన్స్ వర్తిస్తుంది.
- రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రభుత్వ కార్పొరేషన్లు. ప్రభుత్వ రంగ సంస్థల పరిధిలో 5 లక్షల 19 వేల మంది రెగ్యులర్ ఉద్యోగులున్నారు. వీరితో పాటు 2 లక్షల 38 వేల మంది పెన్షనర్లు ఉన్నారు. మొత్తం 7.57 లక్షల మందికి ఈ ప్రమాద బీమా వర్తిస్తుంది.

**2. ఉద్యోగులకు రెండో శుభవార్త.. క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్**

- దీర్ఘకాలికంగా ప్రభుత్వ ఉద్యోగుల ఎదురుచూస్తున్న మరో కోరికను రాష్ట్ర కేబినెట్ ఈ రోజు నెరవేర్చింది.
- ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు క్యాష్ లెస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ (జుఎూ) అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.
- 3 లక్షల 56 వేల మంది ప్రభుత్వ రెగ్యులర్ ఉద్యోగులతో పాటు 2.88 లక్షల మంది పెన్షనర్లు, వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు మొత్తం 17.07 లక్షల మందికి ఈ పథకం వర్తిస్తుంది.
- ఇకపై ప్రభుత్వ ఉద్యోగులు ఆసుపత్రుల్లో ఒక్క రూపాయి చెల్లించకుండానే వైద్య చికిత్సలు అందుతాయి.
- అన్ని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు 652 ఎంప్యానెల్ ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఈ పథకం వర్తిస్తుంది. దీనిపై మొత్తం 1998 వైద్య చికిత్సలు అందిస్తారు.
- ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ ఎంప్లాయీ కార్డ్ అందిస్తారు.
- రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులకు ఈ ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలని కేబినెట్ నిర్ణయించింది.
- ఈ పథకానికి ప్రభుత్వ ఉద్యోగులు తమ బేసిక్ పే నుంచి 1.5 శాతం తమ వాటాగా చెల్లిస్తారు. అంతే సమాన వాటాను ప్రభుత్వం మ్యాచింగ్ వాటా చెల్లిస్తుంది.



## జవ్వాజి మహేందర్, సింగారం రమేష్‌లకు
# ఆత్మీయ అభినందన సత్కారం!
### సన్మానించిన అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుంగ పట్ల యాకయ్య ముదిరాజ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ భవనం లో హైదరాబాద్ లో ఇటీవల గుండాల మండలంకు చెందిన వికలాంగులు ఉత్తమ సామాజిక సేవ 2026 మహాత్మా గాంధీ జాతీయ వార్డు పొందిన జవ్వాజి మహేందర్,సింగారం రమేష్ లకు సోమవారం అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుంగపట్ల యాకయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో దేశభక్తి దినోత్సవం సందర్భంగా అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు సదానందం ముదిరాజ్ చే అవార్డు గ్రహీతలకు శాలువాతో సత్కరించి మెమొంటో అందించి ఆత్మీయ అభినందన సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో సురేందర్ శ్రీనివాస్, దివాకర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైఫల్యమే కారణం..



రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి నలుగురు మృతి చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఆయన, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆహార భద్రత అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని జగన్ ఆరోపించారు. ఈ దారుణానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి విషాదాలు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగాలని, అవసరమైతే నిపుణులైన వైద్య బృందాలను పంపాలని జగన్ కోరారు. ఆహార భద్రత తనిఖీలను కట్టుదిట్టం చేసి, పాల వంటి నిత్యావసరాలపై ప్రజలకు నమ్మకం కలిగించాలని విజ్ఞప్తి చేశారు. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నగరంలోని లాలా చెరువు, చౌడేశ్వరి నగర్ ప్రాంతాల్లో గత రెండు రోజులుగా నలుగురు మరణించారు. మూత్రం రాకపోవడం (అనూరియా) లక్షణాలతో వీరు మృతి చెందగా, దీనికి కల్తీ పాలే కారణమని అనుమానిస్తున్నారు. ఆదివారం రాత్రి ఎస్. శేషగిరిరావు (72), రాధా కృష్ణమూర్తి (74) మరణించారు. అంతకుముందు మరో ఇద్దరు చనిపోయారు. ఈ నెల 15 నుంచి సుమారు 14 మంది అనారోగ్యంతో వివిధ ఆసుపత్రుల్లో చేరారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నారు. బాధితులంతా ఒకే పాల వ్యాపారి వద్ద పాలు కొనుగోలు చేయడంతో కల్తీ జరిగి ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.

## కొయ్యలగూడెం మండలంలో రవాణా సమస్యకు పవన్ పరిష్కారం

ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రవాణా సమస్యకు పరిష్కారం లభించింది. ఆయన ప్రత్యేక చొరవతో ఎర్రంపేటరాజవరం గ్రామాల మధ్య 3 కిలోమీటర్ల డొంక రోడ్డు నిర్మాణం కేవలం మూడు నెలల్లోనే పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. గతంలో ఈ దారి బురదమయంగా ఉండి, ప్రయాణానికి తీవ్ర ఇబ్బందికరంగా ఉండేది. స్థానికులు, రైతులు పడుతున్న కష్టాలను తెలుసుకున్న పవన్ కల్యాణ్, ఈ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నుంచి రూ.60 లక్షల నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేశారు. ఈ రోడ్డు నిర్మాణంతో దాదాపు 12,500 మంది ప్రజలకు రవాణా కష్టాలు తీరాయి. ముఖ్యంగా రైతులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా మారింది.

## ఝార్ఖండ్ లో కుప్పకూలిన ఎయిర్ అంబులెన్స్

ఝార్ఖండ్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఏడుగురు ప్రయాణికులతో రాంచీ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ అంబులెన్స్ చత్రా జిల్లాలో కుప్పకూలింది. ఈ ఘటనలో విమానంలో ఉన్న ఏడుగురూ మరణించినట్లు అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే.. రెడ్‌బర్డ్ ఎయిర్‌వేస్‌కు చెందిన బీచ్‌క్రాఫ్ట్ జ90 ఎయిర్ అంబులెన్స్ నిన్న రాత్రి 7:11 గంటలకు రాంచీ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయింది. తీవ్ర గాయాలపాలైన సంజయ్ కుమార్ అనే రోగికి మెరుగైన చికిత్స అందించేందుకు ఢిల్లీకి తరలిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. టేకాఫ్ అయిన సుమారు 20 నిమిషాల తర్వాత, వాతావరణం అనుకూలంగా లేనందున మార్గాన్ని మళ్లించాలని పైలట్ కోరినట్లు, ఆ తర్వాత విమానంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న ఇద్దరు పైలట్లు, రోగి, ఒక డాక్టర్, పారామెడిక్, ఇద్దరు సహాయకులు సహా మొత్తం ఏడుగురూ మరణించినట్లు చత్రా డిప్యూటీ కమిషనర్ కీర్తిశ్రీ జి వెల్లడించారు. అయితే, మృతుల సంఖ్యపై భిన్నమైన కథనాలు వెలువడుతున్నాయి. ఈ ఘటనలో ఒకరు మాత్రమే మరణించి, ఆరుగురు ప్రాణాలతో బయటపడ్డారని కొన్ని నివేదికలు పేర్కొంటుండటంతో కాస్త గందరగోళం నెలకొంది. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా యంత్రాంగం, సహాయక బృందాలు చత్రా జిల్లాలోని సిమారియా అటవీ ప్రాంతంలోని ప్రమాద స్థలానికి చేరుకున్నాయి.

# తన పేరుతో సంస్థల ఏర్పాటుపై స్పందించిన కేటీఆర్

తన పేరుతో కొంతమంది సంస్థలను ఏర్పాటు చేసినట్లు వచ్చిన వార్తలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' పేరుతో కొన్ని సంస్థలు కార్యకలాపాలు చేపడుతుండటంపై ఆయన స్పందించారు. తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని వెల్లడించారు. అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించేది లేదని స్పష్టం చేశారు. తన పేరుతో కార్యకలాపాలు నిర్వహించే సంస్థలకు ఎలాంటి గుర్తింపు, అనుమతి లేదనే విషయం అందరూ గుర్తించాలని అన్నారు. ఎవరైనా పనిచేయాలనుకుంటే కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ పరిధిలోనే చేయాలని కేటీఆర్ స్పష్టం చేశారు. తన పేరుతో పలు సంస్థల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను నిలిపివేయాలని, తనపై అభిమానం ఉన్నవాళ్లు బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేయాలని సూచించారు.

## ఈసారి సేవ చేసే అవకాశం బీజేపీకి ఇవ్వండి

బెంగాల్ భూమి దేశానికి అనేక మంది గొప్ప వ్యక్తులను అందించిందని.. నేతాజీ సుభాష్ చంద్రబోస్, రవీంద్రనాథ్ ఠాగూర్‌లను ఉదహరించారు. బెంగాల్‌కు కీర్తిని తెచ్చిన గొప్ప వ్యక్తులను, దానికి కొత్త దిశానిర్దేశం చేయవలసిన అవసరాన్ని తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ దార్శనికతను కూడా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సహకరించకపోయినా.. అనేక కేంద్ర పథకాల ప్రయోజనాలు పశ్చిమ బెంగాల్‌లోని లక్షలాది మందికి చేరాయని పేర్కొన్నారు. రైతులు, యువత, మహిళలు, పేదల కోసం ప్రారంభించిన పథకాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. గత 11 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని మోడీ గుర్తుచేశారు. ఇటీవల కాలంలో రాష్ట్రం వెనుకబడి ఉందని లేఖలో రాశారు. రాజకీయ హింస, అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు రాష్ట్ర పురోగతికి ఆటంకం కలిగిస్తున్నాయని ఆరోపించారు. యువత వలసలు, పెట్టుబడుల కొరత గురించి కూడా ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలని మోడీ కోరారు.

# తిరుమలరుమల లడ్డూ వివాదం..

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తిరుమల నెయ్యి వ్యవహారంపై ఇప్పటికే సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ సిట్ దర్యాప్తు చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా మరో కమిటీని ఎలా ఏర్పాటు చేస్తుందని సుబ్రహ్మణ్యస్వామి తన పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సీఎం చంద్రబాబు, టీటీడీ, సీబీఐని ప్రతివాదులుగా చేర్చారు. స్వామి వాదనలను తోసిపుచ్చిన ధర్మాసనం.. ఒక దర్యాప్తు సంస్థ విచారణ మరో కమిటీపై ప్రభావం చూపదని స్పష్టం చేసింది. "రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ పరిపాలనాపరమైన లోపాలను గుర్తించేందుకు ఏర్పాటు చేయబడింది. ఇది సీబీఐ దర్యాప్తును ప్రభావితం చేస్తుందని మేము భావించడం లేదు. చట్ట ప్రకారం సిట్, ఏకసభ్య కమిటీ తమ తమ విధులను నిర్వర్తించవచ్చు" అని ధర్మాసనం పేర్కొంది. ఈ రెండు విచారణలు వేర్వేరని, ఒకదాని పరిధిలోకి మరొకటి రాదని (ఓవర్‌లాపింగ్ కాదని) తేల్చి చెప్పింది. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కోసం నెయ్యి కొనుగోలు టెండర్లు, నిబంధనల సడలింపులో లోపాలు జరిగాయని సీబీఐ సిట్ తన నివేదికలో ప్రభుత్వానికి వెల్లడించింది. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కూడా సూచించింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా ఎవరిపై, ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిఫార్సు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్‌కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 45 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఈ కమిటీని ఆదేశించింది. తాజాగా సుప్రీంకోర్టు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో దినేశ్‌కుమార్ కమిటీ తన విచారణను ముందుకు తీసుకెళ్లేందుకు మార్గం సుగమమైంది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుంది.

# పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్...

(మొదటి పేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో ప్రజల మన్ననలు పొందుతూ, అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బందిని గుర్తించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. పనితీరు సరిగా లేని వారిని గుర్తించి ప్రేరణ కల్పించడంతో పాటు, బాగా పనిచేస్తున్న వారిని ప్రశంసించడం ద్వారా ఉద్యోగుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం పెరుగుతుందని ఉన్నతాధికారులు సైతం ఏకీభవించారు. "ప్రతి నెలా ఉత్తమ పనితీరు కనబరిచే ఉద్యోగులను గుర్తించి, వారికి అభినందన లేఖలు పంపాలి. ఈ ప్రశంసలను వారి సర్వీస్ రికార్డులలో కూడా నమోదు చేయాలి. ఇది వారి కెరీర్‌కు దోహదపడుతుంది," అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ విధానం ప్రభుత్వ ఉద్యోగులను అభినందించడంలో ఒక కొత్త అధ్యాయమని, దీని ద్వారా పాలనలో మరింత సానుకూల మార్పు వస్తుందని అధికారులు పేర్కొన్నారు. వైద్యారోగ్యం, దేవదాయ శాఖల పనితీరుపై సమీక్షిస్తూ సీఎం పలు కీలక సూచనలు చేశారు. "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి బోధనాసుపత్రుల వరకు అన్ని స్థాయిల్లో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలను బాధ్యులను చేయండి. పారిశుద్ధ్యం, వైద్య పరికరాల నిర్వహణపై ఆసుపత్రుల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు పూర్తి బాధ్యత అప్పగించాలి. ఏ ఆస్పత్రిలోనూ వైద్యుల కొరత ఉండకూడదు. అవసరమైన చోట తక్షణం నియామకాలు చేపట్టేలా కలెక్టర్లతో సమన్వయం చేసుకోండి" అని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే, దేవాలయాల్లో భక్తులకు సౌకర్యాలు మెరుగుపరచాలని, ఆధ్యాత్మిక వాతావరణం ఉండేలా చూడాలని దేవదాయ శాఖ అధికారులకు సూచించారు. రెవెన్యూ శాఖ పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. "రెవెన్యూ శాఖకు ఉన్న చెడ్డపేరు పోవాలి. గతంతో పోల్చుకుంటే స్పష్టమైన మార్పు కనిపించాలి.

## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్ష

రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి నలుగురు మృతి చెందడం, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు. రాజమండ్రిలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్, లాలాచెరువు ప్రాంతాల్లో కల్తీ పాలు సేవించడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మరణించగా, 13 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో చాలామంది కిడ్నీలు పూర్తిగా పనిచేయకపోవడంతో (అనూరియా) బాధపడుతున్నట్లు వైద్యులు ప్రాథమికంగా గుర్తించారు.



## పిఎంజెజెబివై చెక్కు అందజేసిన రాయికల్ యూనియన్ బ్యాంకు మేనేజరు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 23జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోనీ కొత్తపేట గ్రామానికి చెందిన టి.రాజేందర్ పిఎంజెజెబివై భీమా పథకం ?436 రూపాయల ప్రీమియం ను ఆర్థిక అక్షరాస్యత కేంద్రం-మేడిపల్లి వారిచే పిఎంజెజెబివై పథకంలో చేరగా...ఇటీవలే కస్టమర్ మరణించిన విషయాన్ని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ నాగేంద్రప్రసాద్ తెలుసుకొని సంబంధిత పత్రాలను యూనియన్ బ్యాంకు మేనేజర్ నరేష్ కి అందజేయగా ఆయన క్లెయిమ్ ప్రాసెస్ చేయించి అట్టి 2లక్షల రూపాయల భీమా క్లెయిమ్ చెక్కు డబ్బులను నామినిగా ఉన్న అతని భార్య లహరి కి అందజేశారు. అనంతరం మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు పిఎం ఎస్ బి వై, పిఎంజెజెబివై ప్రభుత్వ భీమా పథకాలలో చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ నరేష్, యూనియన్ బ్యాంకు సిబ్బంది, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మేడిపల్లి కౌన్సిలర్లు నాగేంద్రప్రసాద్, నవీన్, మేఘమాల తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న సాంబయ్య కి కనకమామిడి నరేందర్ గౌడ్ ఆర్థిక సాయం..

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ కు చెందిన సాంబయ్య ఆరోగ్యం బాగా లేక కూకట్ పల్లి రామ్ దేవ్ రావు హాస్పిటల్ లో ఉన్నాడని తెలుసుకొని కనక మామిడి నరేందర్ పరామర్శించారు అనంతరం డాక్టర్ తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సుహృత్ ట్రస్ట్ ద్వారా ఈరవై వెయ్యి రూపాయలు. 20000/- రూపాయల చెక్ ను ఇచ్చారు. ఈ సందర్భంగా కనకమామిడి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ సాంబయ్య కుటుంబానికి ఇంకా ఏమైనా అవసరం ఉన్న ఆదుకుంటామని, నేనున్నానని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సాంబయ్య కుటుంబ సభ్యులు నరేందర్ గౌడ్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కుమ్మెర సంఘటనపై స్పందించిన తెలంగాణ రజక సంఘం నాయకులు చిలికేశ్వరం అనిల్

### నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర ఘటనలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

### పసికందు మరణానికి కారణమైన వాళ్లపై హత్య కేసుతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేయాలి



వంగూర్ వార్త మిర్రర్ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా, అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ పెత్తందారుల నిందితులపై తక్షణమే హత్యా నేరం తో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేయాలని రజక సంఘం నాయకులు చిలికేశ్వరం అనిల్ డిమాండ్ చేశారు. కుమ్మెర గ్రామంలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా, రజక కుటుంబం,స్వామివారి దర్శనం కోసం టికెట్టు లేకుండా గుడిలోకి ప్రవేశించారని, గ్రామ సర్పంచి అగ్రకుల నాయకులు, రజకులను బూతులు తిడుతూ, విచక్షణ రహితంగా ప్రవర్తించి రజకులపై దాడి చేసి, అసభ్య పదజాలం తో దూషించడం, రెండు నెలల పసిపాపని అని కూడా చూడకుండా కళ్లు నెత్తికెక్కి అతి కిరతకంగా తన్ని, కింద పడేసి చంపడం అగ్రకులాల అహంకారానికి నిదర్శనం ఈ ఊరిలో ప్రజా ప్రతినిధి మేమే అనే అహంకారంతో అత్యంత వెనుకబడిన బిడ్డల పైన దాడులు చేస్తూ, పసిబిడ్డల ప్రాణాలు తీయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా అయిన నాగర్ కర్నూల్ లో ఈ నెల 18న ఘటన జరిగిన ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం.పాలమూరు కి వచ్చిన ప్రతి సారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు మట్టి నెల నాకు జన్మనిచ్చిన తల్లి అని చెప్పుకోడానికి సిగ్గుచేటు అని నేను భావిస్తున్నచెప్పుకుంటారు కదా పాలమూరు బిడ్డని పాలమూరు బిడ్డల ఆశీర్వాదం తోనేఈ రోజు ముఖ్యమంత్రిని అయిన అని మరి ఈ రోజు అదే పాలమూరు బిడ్డకు జరుగున్న అన్యాయాన్ని మీరు ఎందుకు కండిస్తాలేరు, ఆ నిందితులను ఎందుకు అరెస్ట్ చేయట్లేదు.ప్రభుత్వం దీనిపైన ఎందుకు చర్యలు తీసుకోవట్లేదు. ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తుంది కచ్చితంగా దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని తెలియచేస్తాముఒక తెలంగాణ బీసీ బిడ్డగా మా రజక జాతికి అన్యాయం చేసిన వ్యక్తులని తక్షణమే నిలదీయాల్సిన అవసరం ఉంది. అలానే వారి కుటుంబానికి నష్టం పరిహారం చెల్లించి పూర్తిగా ప్రభుత్వం అండగా ఉండాలని తెలిపారు.నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరించారు



## కిష్టంపేట లోని శ్రీ రాజ రాజేశ్వర దేవాలయం లో అన్న ప్రసాద వితరణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 23హిందూ సాంప్రదాయం ప్రకారం, అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని చెబుతుంటారు. ఎందుకంటే ఒకపూట భోజనం పెట్టి ఇతరుల కడుపు వెంటనే నింపొచ్చు. అంతేకాదు దీని వెనుక అనేక కారణాలున్నాయంట. అందుకే అన్నదానం అన్నిదానాల కన్నా ప్రధానమైందని పండితులు చెబుతుంటారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లోని శ్రీ రాజ రాజేశ్వర దేవాలయం లో సోమవారం రోజున శ్రీ రాజరాజేశ్వర స్వామి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ జరిగింది. . ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పరిసర గ్రామ ప్రజలు పాల్గొని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో రాజరాజేశ్వర స్వామి సేవా సంఘం కార్యవర్గ సభ్యులు మ్యాకల మారుతీ, మ్యాకల రాజశేఖర్, మ్యాకల ప్రతాప్, మ్యాకల శేషి, కిరణ్ పాల్గొన్నారు.

## మర్రిగూడెంలో పోచమ్మ గుడి పునర్ నిర్మాణం కై శంకుస్థాపన

### భూమి పూజలో పాల్గొన్న తుక్కాపూర్ గ్రామ సర్పంచ్ జనగాం పాండు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామం 10వ వార్డు ఎస్సీ కాలనీ(మర్రిగూడెం)లో పోచమ్మ గుడి పునర్నిర్మాణం శంకుస్థాపన సర్పంచ్ జనగాం పాండు ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 8:00 గంటలకు భూమి పూజ చేసి పోచమ్మ గుడి నిర్మాణంముగ్గు పోయటం జరిగింది కావున గ్రామ ఉపసర్పంచ్ వార్డు మెంబర్స్ గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీ లు మాజీ ఉపసర్పంచులు,,మాజీ ,వార్డ్ మెంబర్లు గ్రామ పంచాయతీ సిబ్బంది సర్పంచ్ జనగాం పాండు ఉపసర్పంచు రాసాల లింగస్వామియాదవ్ ,10 వ వార్డు మెంబరు ఎలకొండ



అలివేలరాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచులు నోముల మహేందర్ రెడ్డి, పుట్ట వీరేష్,యాదవ్ మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్ నల్లమాస సత్యనారాయణ గౌడ్ మాజీ ఉపసర్పంచ్,ముంత సతీష్,పడమటి జైపాల్ రెడ్డి,వార్డు మెంబర్లు:జనగాం మహేష్,రత్నపురం శ్రీకాంత్,జనగాం ఇందిరమ్మయాదగిరి, రాసాల శరత్ యాదవ్ , ఏడుమేకల మహేష్, వల్లపూ సతీష్, యాదవ్ ముంత కృష్ణవేణిరమేష్ యాదవ్ , దొమ్మాటి భాగ్యలక్ష్మిదేవేందర్,జనగాం మహేష్, రాసాల రాజు,రత్నపురం వెంకటేష్,రత్నపురం పురుషోత్తం,రత్నపురం శ్రీనివాస్,పాశం యాదగిరి, గుడిసె నర్సింహ,పాశం దేవేందర్,పాశం నరేష్,పాశం నరేశ్, జహంగీర్,గుడిసె శ్రీను,గుడిసె స్వామి,స్వామి,జహంగీర్,కుమార్, శ్రీకాంత్,సతీష్,గ్రామ పెద్దలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొనటం జరిగింది

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు చేయుత



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 23

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిరాశ్రాయులకు, వీధి యాచకులకు చేయూతగా ఆహార ప్యాకెట్ల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెళ్తే జోగిన్ పెల్లి గ్రామంలోని నాగురి వెంకటేష్ తన రిసెప్షన్ కార్యక్రమంలో అదిక మొత్తంలో ఆహారం మిగులగా తన మిత్రులైన శివ, హరీష్ రాయికల్ అమ్మ ఫౌండేషన్ సంప్రదించగా...దాదాపు 100 మంది వీధి నిరాశ్రాయులు, వీధి యాచకులకు మిగులు ఆహారాన్ని ప్యాకెట్ లుగా చేసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, నర్సయ్య, శైలేష్, సుధాకర్, మహేందర్, క్రాంతి, రమేష్,ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## దాచారం గ్రామంలో మహిళా సంఘాల నూతన భవన శంకుస్థాపన చేసిన ఏం ఎల్ ఏ సామెల్

### జడ్పీహెచ్ ఎస్ పాఠశాల లో సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం స్వంత నిధులు రూ.30 వేలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు

వార్తా మిర్రర్ మోత్కూరు ఫిబ్రవరి 24

మహిళల ఆర్థికాభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని,కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మహిళల పేరిట అమలు చేస్తూ మహిళా పక్షపాతిగా కొనసాగుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు.సోమవారం మండలంలోని దాచారం గ్రామంలో రూ.10 లక్షల (ఎన్ ఆర్ ఈ జి ఎస్) నిధులతో చేపట్లనున్న గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా స్వయంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ ,ఇందిరమ్మ క్యాంటీన్లకు ఓనర్లు చేయడంతో పాటు సోలార్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాల సబ్యులకు అప్పగించామన్నారు.మహిళల ఆర్థికాభివృద్ధి కై ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డుతో పాటు మరో 15 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే స్వయంగా ప్రకటించారు. దాచారం నుండి పొడిచేడు వరకు బి టి రోడ్డు పనులు సైతం చేపడుతామని హామీ ఇచ్చారు దాచారం జడ్పీహెచ్ ఎస్



పాఠశాల లో సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం స్వంత నిధులు రూ.30 వేలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే సామెల్ స్వయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నె జ్యోతి వీరేశం, ఉపసర్పంచ్ భీమన బోయిన అయిలయ్య, వార్డు సభ్యులు గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, తహశీల్దార్ జ్యోతి, పంచాయతీ రాజ్ ఏ ఈ శివ, మాజీ సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు,పాఠశాల హెచ్ ఎం వెంకటేష్, స్థానికులు అయిలయ్య, బొనుగ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో ఆకర్షించిన ఖాది మహోత్సవం మరియు కూచిపూడి నృత్య ప్రదర్శన.....

హైటెక్ సీటీ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో ఖాదీ మహోత్సవ 2026 సందర్భంగా సోమవారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీమతి నళిని గాజుల శిష్య బృందం లలిత సంగీతం మరియు కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. శ్రీవల్లి లలిత సంగీతం ఆలపించారు. మూషిక వాహన, బ్రహ్మాంజలి, విన్యకకౌతం, జావళి, జయము జయము, జనుత శబ్దం, దశావతరాలు, జతిస్వరం, మహేశ్వరి, పదం అంశాలను కళాకారులూ శ్రీనిధి, కీసర, కృతిక, శ్రేష్ఠ, నిహిర , జోషునీక, ధాత్రి, లాస్య, శాన్విక, హిమజ, శృతి, ప్రణమ్య, హరిణి , ఆద్య, అద్రితి, అక్షయ, హరిణి, షణ్ముఖ ప్రియా మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## పరీక్షల ముందు విద్యార్థులకు అండగా సేవా సంస్థ

కల్వకుర్తి ఫిబ్రవరి 23 వార్త మిర్రర్ ప్రతినిధి:- సేవ్ ఎన్విరాన్మెంట్ అండ్ పబ్లిక్ స్కూల్స్ ఆధ్వర్యంలో కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా "ఆల్ ఇన్ వన్" పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ గవర్నమెంట్ స్కూల్స్‌కు చెందిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సేవ్ ఎన్విరాన్మెంట్ అండ్ పబ్లిక్ స్కూల్స్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు అందించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతిభ చాటాలని సూచించారు .ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను అందజేసినందుకు సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.




## ప్రజావాణి లో ఫిర్యాదు ల ను వెంటనే పరిష్కరించండి...

### జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే...

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు నర్సింగ్ ,అమెన్పూర్ , పటాన్చెరువు, మియాపూర్ శేరిలింగంపల్లి సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 19 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 4, శేర్లింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 9, నర్సింగ్ సర్కిల్ కార్యాలయంలో 1 , మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో 3 మరియు అమెన్పూర్ సర్కిల్ 2 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు.



# ఉత్సాహభరితంగా సాగిన శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ హ్యాక్ ఫెస్ట్ 2026:

.....ఉత్సాహభరితమైన ఇన్నోవేషన్ హ్యాకథాన్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 23... శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ లో విజయవంతంగా హ్యాక్ ఫేస్ట్ 2026.. అనే ఉత్సాహభరితమైన ఇన్నోవేషన్ హ్యాకథాన్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొని వాస్తవ ప్రపంచ సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను రూపొందించి ప్రదర్శించారు.ఐదు భవిష్యత్‌కు అనుగుణమైన సాంకేతిక విభాగాలను కవర్ చేసిన ఈ హ్యాకథాన్‌లో, ద్యూయల్-ప్రాబ్లమ్ ఫార్మాట్ అమలుచేయబడింది. ప్రతి బృందం రెండు కూర్చిన సమస్యలను పరిష్కరించేలా సవాలు విసిరింది. ఎస్ఎన్ఐ ఎస్ టి ట్రైనింగ్ డీన్ అరుణ వరణాసి, మను గుప్తా, అలాగే ఉత్సాహభరితమైన విద్యార్థి వాలంటీర్ల బృందం నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థి బృందాలు వివిధ జ్యూరీ ప్యానెల్స్‌కు పలు మార్లు ప్రెజెంటేషన్లు ఇవ్వడం ద్వారా కఠినమైన మూల్యాంకన ప్రక్రియను అనుభవించాయి. గ్రాండ్ స్ట్రీట్, బీయింగ్ జీరో, స్మార్ట్ ఇంటర్వ్యూస్ నుంచి వచ్చిన ఇండస్ట్రీ మెంటర్లు విద్యార్థులకు మార్గనిర్దేశం చేయడంలో, ఉత్తమ ప్రాజెక్టుల ఎంపికలో జ్యూరీకి సహకరించడంలో కీలక పాత్ర పోషించారు. వాలెడిక్టరీ కార్యక్రమంలో కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ గ్రూప్ డైరెక్టర్ వాసుదేవ యెల్లపు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.




## లాలాపేట్ లో ఘనంగా కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ శివకుమార్ జన్మదిన వేడుకలు



### .. హాజరైన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొ. ఇటిక్యాల పురుషోత్తం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 23.. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీరామ్ శివకుమార్ జన్మదిన వేడుకలు లాలాపేట్ లో ఘనంగా నాయకులు, కార్యకర్తలు, సామాజికవేత్తలు, కుటుంబ సభ్యుల మధ్యన ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు బొకేలు అందజేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శ్రీరామ్ శివకుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి మాజీ బోర్డు మెంబర్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దర్గా సుఖేందర్ రెడ్డి, శ్రీరామ్ సంతోష్, నాయకులు ఉపేందర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అరైవ్ అలైవ్ ప్రచారం -- రెండో దశ"లో భాగంగా విద్యానగర్‌లో రహదారి భద్రత అవగాహన






సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 23...రహదారి ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్ ప్రచారం -- రెండో దశ"లో భాగంగా విద్యానగర్‌లోని వివేకానంద గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్, ఉస్మానియా యూనివర్సిటీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఈస్ట్ జోన్ సహాయ పోలీసు కమిషనర్ ఎ. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా రహదారి భద్రతపై బాధ్యతాయుత దృక్పథం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. మన భద్రతతో పాటు ఇతరుల భద్రత కోసం కూడా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరాన్ని వివరించారు.ప్రతి ద్విచక్రవాహనదారుడు మరియు వెనుక కూర్చునే ప్రయాణికుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారులో ప్రయాణించేప్పుడు సీటుబెల్ట్ వినియోగించాలి, జీబ్రా క్రాసింగ్ వద్ద నియమాలు పాటించాలి, ఓవర్‌టేకింగ్ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి, బాధ్యతాయుతంగా వాహనం నడపాలని సూచించారు. ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం అలవాటు చేసుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ వినియోగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, రెడ్ సిగ్నల్ దాటడం, అతివేగం, ముగ్గురు ఒకే వాహనంపై ప్రయాణించడం వంటి కారణాల వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. రోడ్డు దాటేటప్పుడు జీబ్రా లైన్స్ వినియోగించడం, ఫుట్‌పాత్‌పై నడవడం వంటి చర్యలు ప్రాణాలను కాపాడుతాయని తెలిపారు. తల్లిదండ్రులు, పెద్దలను గౌరవిస్తూ క్రమశిక్షణతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలపై క్విజ్ నిర్వహించి విజేతలకు హీరో మోటో కార్ప్ తరపున హెల్మెట్లు బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రభు, వైస్ ప్రిన్సిపల్ డా. లావణ్య, అధ్యాపకులు, సుమారు 150 మంది ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే హీరో మోటర్ మేనేజర్ సాదిక్, బేగంపేట టిటిఐ సిబ్బంది సాయికుమార్, కృష్ణ తదితరులు హాజరయ్యారు.



## నేరేడు గోమ్ము లో ఐ సిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన

నేరేడు గోమ్ము ఫిబ్రవరి 23 వార్త మిర్రర్::నేరేడు గోమ్ము మండలం లోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులతో బేటి బచావో బేటి పడావో మీద కాన్వర్జేన్సీ సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు వివరించడం జరిగింది, బాల్యవివాహాల వల్ల విద్య ఆగిపోతుంది ,ఆరోగ్య సమస్యలు వస్తాయి, భవిష్యత్తు నాశనం అవుతుంది ,కాబట్టి ఎక్కడైనా బాల్యవివాహం జరిగే పరిస్థితి ఉంటే వెంటనే 1098 హెల్ప్ లైన్ నెంబర్ కి సమాచారం ఇవ్వాలి అని తెలియజేశారు. సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా బాలబాలికలపై పడుతుంది సోషల్ మీడియాను ఎంతవరకు అవసరమో అంతవరకే ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు, తెలియని వ్యక్తులతో చాట్ చేయకూడదు, వ్యక్తిగత సమాచారం ఫోటోలు పంపకూడదు అని వివరించడం జరిగింది.మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్ కి సమాచారం ఇవ్వాలి అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం విజయ్ సి డి పి ఓ చంద్రకళ ఎమ్మార్వో ఉమాదేవి ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభ, మేరీ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిపి మ్యూజిక్ యూట్యూబ్ సిల్వర్ బటన్ ని ఓపెన్ చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి

### పిలగా మల్లారెడ్డి... ఫోక్ సాంగ్ షూటింగ్ మార్చిలో ప్రారంభం

దేవరకొండ ఫిబ్రవరి 23 వార్త మిర్రర్:::ఆదివారం రోజు మాజీ మంత్రి మల్లారెడ్డి గృహంలో డిపి మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లో లక్ష సబ్స్క్రైబర్స్ అయిన సందర్భంగా యూట్యూబ్ నుండి వచ్చిన సిల్వర్ బటన్ లోగోను మాజీ మంత్రి మల్లారెడ్డి ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్య దేవరకొండ డిపి మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లోని పాటలు అందర్నీ ఎంతగానో వినూత్నంగా, అలరిస్తున్నాయని తెలిపారు. డిపి మ్యూజిక్ ఛానల్ ను సపోర్ట్ చేసి ఆశీర్వదించాలని కోరారు.. అనంతరం ఆర్య దేవరకొండ శాలువాతో సన్మానించి మాట్లాడుతూ.. వచ్చే నెలలో మల్లారెడ్డి సార్ వారి కొన్ని జీవిత సన్నివేశాలను పిలగా మల్లారెడ్డి అనే టైటిల్ తో పల్లె పాటగా చిత్రీకరిస్తున్నామని తెలియజేశారు. ఈ పాటకు ఆర్య దేవరకొండ హీరోగా, డైరెక్టర్ గా, ముసిని యశ్వంత్ లక్ష్మణ ఎడిటర్ గా సార్ జీవిత చరిత్రను పాట రూపంలో తెలియజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ పాట చిత్రీకరణ దేవరకొండ పరిసర ప్రాంతాలలో మార్చిలో ప్రారంభం కానుందని అన్నారు. ఈ కార్యక్రమం లో డిపి మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ అధినేత ఆర్య దేవరకొండ, మర్రి చెట్టు తండా మాజీ సర్పంచ్ నేనావత్ శీను నాయక్ , పెంటోజి, యశ్వంత్ లక్ష్మణ, తదితరులు పాల్గొన్నారు..



## మాజీ మంత్రి, అధికారుల దృష్టికి డ్రైనేజీ సమస్య స్పందించిన మాజీ మంత్రి, జోనల్ కమిషనర్

### సమస్య పరిష్కారానికి క్షేత్రస్థాయిలో అధికారుల బృందం పరిశీలన

### మాజీ కార్పోరేటర్ అనిల్ యాదవ్



బాలాపూర్, వార్త మిర్రర్ జిహెచ్ఎంసి మీర్ పేట్ 60వ డివిజన్ లోని సాయి సామ్రాట్ నగర్ కాలనీ లో దీర్ఘకాలికంగా నెలకొన్న భూగర్భ డ్రైనేజీ అవుట్లెట్ సమస్య ను పరిష్కరించాలని కోరుతూ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు సబిత ఇంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. మాజీ మంత్రి వెంటనే స్పందిస్తూకాలనీ వాసులు ఎదుర్కొంటున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ ను ఆదేశించారు. కాలనీవాసులతో కలసి మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఇచ్చిన వినతి పత్రానికి స్పందించి జోనల్ కమిషనర్, ఇంజనీరింగ్ శాఖ అధికారులను క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి నివేదిక అంద జేయాలని ఆదేశించారు..సాయి సామ్రాట్ నగర్ కాలనీలో నెలకొన్న ధీర్ఘకాలిక భూగర్భ అవుట్లెట్ పనులను త్వరితగతిన ప్రారంభించడానికి బడంగ్ పేట్ సర్కిల్ డి ఈ వెంకన్న , ఏఈ సౌమ్య , మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ అశోక్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ కాలనీ వాసులు లక్ష్మారెడ్డి, విమల్ శుక్లా, పర్వతాల్ రెడ్డి పాల్గొన్నారు.

## తహసీల్దార్ లు మరియు మీసేవ ఆపరేటర్ లు అప్డేట్ కావాలి

పదర ఫిబ్రవరి 23 వార్త మిర్రర్::

పెళ్లయిన అమ్మాయిలకు పదరా మండల కేంద్రంతో కులం సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు టీ జీ పి ఎస్ సి లో ఓ టీ ఆర్ అప్డేట్ చేసుకోవడానికి ఈ నెల 25 చివరి తేదీ గా ప్రభుత్వం నిర్ణయించింది కానీ పదర మండల కేంద్రంలో పెళ్లయిన ఆడ పిల్లలకు కులం సర్టిఫికేట్ ఇవ్వడం లేదు భర్త అడ్రస్ ఎక్కడ ఉందో అక్కడ తీసుకోవాలని మీసేవ వాళ్లు, తహసిల్దార్ చెప్తున్నారు వీళ్లు తెలిసి మాట్లాడుతున్నారా తెలియక మాట్లాడుతున్నారా అర్థం కావడం లేదు ఉదాహరణకు కులాంతర వివాహం చేసుకున్నవారు ఎవరైనా ఉన్నట్లయితే మరి ఆ అమ్మాయి చదువుకొని ఉంటే ఆ అమ్మాయికి తన తండ్రి కులం వర్తిస్తుందా? లేదా తన భర్త కులం వర్తిస్తుందా? భర్త కులం వర్తిస్తుందని తహసిల్దారు, మీ సేవ ఆపరేటర్ సమాధానం చెబుతున్నారు మరి వీరికి తెలియకపోతే తెలుసుకొని పక్క మండలాలలో ఎలా చేస్తున్నారో తెలుసుకొని ఇవ్వాలి లేదంటే తెలిసిన ఇంకా ఎవరినైనా తెలుసుకొని వీరికి కులం సర్టిఫికేట్ జారీ చేయాలి కానీ మేము ఇవ్వము అని మొండిగా మాట్లాడడం తగదని అభ్యర్థులు వాపోతున్నారు ఓ టీ ఆర్ ఎడిట్ చేసుకోకపోతే రాబోయే నోటిఫికేషన్ లలో ఈ పెళ్లి అయిన అమ్మాయిలు పోటీ పరీక్ష లకు దూరం అవుతారు దీనికి తహసీల్దార్ బాధ్యత వహిస్తారా? మీ సేవ ఆపరేటర్ బాధ్యత వహిస్తారా? మరి ఇలా అవగాహనాలేమితో వ్యాహరించి ఎంత మంది ఈ మండలం లో పెళ్లి అయిన ఆడపిల్లల జీవితాలతో ఆడుకుంటారో అర్థం అయితలేదని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.






## సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో మాజీ మంత్రి

బాలాపూర్, వార్త మిర్రర్ మీర్ పేట్ 60 డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి హిల్స్ జిల్లెలగూడ సేవాలాల్ భవన్ లో ఏర్పాటు చేసిన లిసంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జన్మదిన మహోత్సవాలలో ముఖ్య అథితులుగా రాష్ట్ర మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూసందర్భంగా మాట్లాడుతూ...బంజరాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడులను మీర్ పేట్ 60వ డివిజన్ లో నిర్వహించడం చాలా సంతోషం గా ఉందన్నారు. సేవాలాల్ మహారాజ్ అహింసా సిద్ధాంతానికి పునాది వేసి అచరించిచూ పారని తెలిపారు. బంజారాలు అనాడు రాజుల కాలం నుండి బ్రిటీష్‌కాలం వరకు అయా రాజ్యాలకు అవసరమైనయుద్ధ సామాగ్రిని చేరవేస్తూసంచార జీవనం సాగిస్తూ ఉండే వారని తెలిపారు. సేవాలాల్ మహారాజ్ బోదనల వల్ల బంజారా జాతిపురోగమించడానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. సంత్ సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడిచి ప్రతీ ఒక్కరు బాగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. బంజారాలకు రిజర్వేషన్ కల్పించి, ఉన్నత స్థితికి రావడానికి సేవాలాల్ మహారాజ్ ఎంతగానో కృషిచేశారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, దోమలపల్లి రాజ్ కుమార్, కంటెస్టెడ్ కార్పొరేటర్లు అబ్బనమోని గోపి యాదవ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అనిత హతిరాం నాయక్, మాజీ కాట్రావత్ కోట్యా నాయక్, మాజీ టెంపుల్ డైరెక్టర్ సుర్వి లత శేఖర్ గౌడ్, నాయ కులు సాయి యాదవ్ సేవాలాల్ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఫోఫేసర్ "డా" శంకర్ కుమార్ నాయక్, పూర్యా నాయక్ , బన్సీలాల్ నాయక్, వెంకటేష్ నాయక్, జగన్ నాయక్, రత్తు నాయక్, రాములు నాయక్, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన

దేవరకొండ ఫిబ్రవరి 23 వార్త మిర్రర్: దేవరకొండ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ దేవరకొండ నందు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం మీద లైన్ డిపార్ట్మెంట్స్ తో మండల స్థాయి కన్వర్జెన్సీ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీమతి చంద్రకళ మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు వివరించడం జరిగింది, బాల్యవివాహాల వల్ల విద్య ఆగిపోతుంది ,ఆరోగ్య సమస్యలు వస్తాయి, భవిష్యత్తు నాశనం అవుతుంది ,కాబట్టి ఎక్కడైనా బాల్యవివాహం జరిగే పరిస్థితి ఉంటే వెంటనే 1098 హెల్ప్ లైన్ నెంబర్ కి సమాచారం ఇవ్వాలి అని తెలియజేశారు,ఏ సి డి పి ఓ శ్రీమతి అనురాధ మాట్లాడుతూ సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా బాలబాలికలపై పడుతుంది సోషల్ మీడియాను ఎంతవరకు అవసరమో అంతవరకే ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు, తెలియని వ్యక్తులతో చాట్ చేయకూడదు, వ్యక్తిగత సమాచారం ఫోటోలు పంపకూడదు అని వివరించడం జరిగింది. షీ టీం ఎస్ఐ సాలకమ్మగారు మాట్లాడుతూసైబర్ బుల్లింగ్ డిజిటల్ వైలెన్స్ జరిగినట్లయితే 1930 , మహిళా హెల్ప్ లైన్ 181 నెంబర్ కి సమాచారం ఇవ్వాలి అని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమం గురించి ఎంపీడీవో శ్రీమతి పార్వతి మాట్లాడుతూ గ్రామస్థాయి మీటింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చూసుకుంటామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఐకెపి, హెల్త్, పంచాయతీ సెక్రటరీలు , అషెం సూపర్వైజర్స్ ఎన్ రాధ, ఎం విజయలక్ష్మి, డి చిట్టెమ్మ, అంగన్వాడి టీచర్స్ పద్మ, సుశీల, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు..

